ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పెద్దపల్లి
జిల్లా వార్తలు
5★
గురువారం 25 ఏప్రిల్ 2024

ఉద్యోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలి 8లో..

నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి 8లో..

ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి..

- ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 46.31 శాతం - ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 59.32 శాతం ఉత్తీర్ణత - ఫలితాల్లో ఇతర జిల్లాల కంటే వెనుకంజ



టాపర్స్‌తో శ్రీవాణి కరస్పాండెంట్ శశాంకతో పాటు అధ్యాపక బృందం



ఆర్ శ్రీనిధి



మున్నాజ్



ఎన్.స్ఫూర్తి



డి.అక్షయ



జి.హసిని

పెద్దపల్లి కల్చరల్, ఏప్రిల్ 24: ఇంటర్ మీడియట్ ఫలితాల్లో ఈ ఏడాది కూడా జిల్లాలో బాలురకంటే బాలికలే పైచేయి సాధించారు. ప్రథమ సంవత్సరంలో 46.31 శాతం ఫలితాలను సాధించి 19వ స్థానంలో నిలవగా, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 59.32 శాతం ఫలితాలను సాధించి రాష్ట్రంలో 14వ స్థానంలో నిలిచారు. ఎంపీసీ, బైపీసీలో జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ముందు వరుసలో నిలిచారు. ఈ ఏడాది ప్రథమ సంవత్సరం పరీక్షలకు జనరల్ విభాగంలో 4129 మంది విద్యార్థులు హాజరుకాగా, 1908 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలురు 1739 మందికి 547 మంది 31.45 శాతం, బాలికలు 2381 మందికి 1361 మంది 57.16 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వొకేషనల్ కోర్సుల్లో 1092 మంది విద్యార్థులకు 556 మంది 50.92 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలురు 517 మందికి 147 మంది 28.43 శాతం, బాలికలు 575 మంది విద్యార్థులకు 409 మంది 71.13 శాతం ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం జనరల్ పరీక్షల్లో 4007 మంది విద్యార్థులకు 2377 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలురు 1553 మందికి 659 మంది 42.43 శాతం, బాలికలు 2454 మందికి 1718 మంది 70.01శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వొకేషనల్ విభాగంలో 1037 మందికి 659 మంది 63.55 శాతం ఉత్తీర్ణులయ్యారు. బాలురు 493 మంది విద్యార్థులకు 210 మంది, 42.60 శాతం, బాలికలు 544 మందికి 449 మంది విద్యార్థులు 82.54 శాతం ఉత్తీర్ణులయ్యారు. గత ఏడాదితో పరిశీలిస్తే ఫలితాల్లో జిల్లా కాస్త మెరుగయ్యింది.ప్రథమ సంవత్సరంలో 0.21 శాతం, ద్వితీయ సంవత్సరంలో 0.13 శాతం ఫలితాలు పెరిగాయి. కమాన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన ఆర్ శ్రీనిధి ఎంపీసీలో జిల్లా టాపర్‌గా నిలిచి 1000 మార్కులకు 985 మార్కులు సాధించింది. అదేవిధంగా మొదటి సంవత్సరపు ఇంటర్ ఫలితాలలో గోదావరిఖని జూనియర్ కాలేజ్‌కు చెందిన మునజ్జ అనే విద్యార్థిని సీఈసీలో 500 మార్కులకు 493 మార్కులు, మరో విద్యార్థిని కె స్ఫూర్తి హెచ్ఈసీలో 486 మార్కులు సాధించారని ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి కల్పన తెలిపారు. అలాగే మంథనిలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో 470 మార్కులకు సీహెచ్ సాహిత్య, ఆర్ వైష్ణవిలకు 441 మార్కులు సాధించారు. టి సౌజన్యకు 430 మార్కులు, బైపీసీలో 440 మార్కులకు బి మనుష, ఎన్ హర్షిత, ఎం లిపిక 432 మార్కులు, కే గ్రెస్ 430 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాల్లో ఎంపీసీలో 1000 మార్కులకు ఎన్ అక్షిత 972 మార్కులు, కె లతాదేవి 935 మార్కులు, బైపీసీలో 1000 మార్కులకు ఎండీ సానియా 980 మార్కులు, నైనా అన్జుమ్ 975 మార్కులు సాధించారని ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన ఫలితాలు

ఈ ఏడాది ప్రైవేట్ కళాశాలల కంటే ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన ఫలితాలు వచ్చాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల్లో 48.95 శాతం రాగా, ప్రైవేట్ కళాశాలల్లో 43.36 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో ప్రభుత్వ కళాశాలల్లో 60.6 శాతం, ప్రైవేట్ కళాశాలల్లో 44.6 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

వచ్చేనెల 24 నుంచి అడ్వాన్స్ సప్లిమెంటరీ..

ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణులు కానీ విద్యార్థులు తిరిగి పరీక్షలు రాసేందుకు వచ్చేనెల 24వ తేదీ రెండు సెషన్లలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారని ఇంటర్ నోడల్ అధికారి బి కల్పన తెలిపారు. ఇందుకోసం ఆయా కళాశాలల్లో ఈనెల 25 నుంచి మే 2వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలని తెలిపారు. అలాగే రీకౌంటింగ్ కోసం ఈనెల 24 నుంచి మే 2వ తేదీలోపు ఒక్కో సబ్జెక్టుకు 100 రూపాయలు, రీ వాల్యూయేషన్, స్కాన్ చేసిన జవాబు పత్రాల కోసం ఒక్కో సబ్జెక్టుకు 600 రూపాయలు చెల్లించాలని పేర్కొన్నారు.

ఖని విద్యార్థుల విజయకేతనం

కోల్‌సిటీటౌన్, ఏప్రిల్ 24: ఇంటర్మీడియట్ బోర్డు బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో గోదావరిఖనికి చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులతో విజయం సాధించారు. ప్రైవేట్ కళాశాలతో పాటు ప్రభుత్వ కళాశాల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు.

కాకతీయ, గాంధీ జూనియర్ కళాశాలలో...

ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో నాగుల స్ఫూర్తి 992, కె.సాయిహర్షిత 988, ఆర్.సుప్రియ 985, ఎం.చరిత 982, ఎ.అక్షిత 981, బైపీసీ విభాగంలో డి.అక్షయ శేఖర్ 982, సీఈసీలో యు మల్లిక 974 మార్కులు సాధించారు. అలాగే ప్రథమ సంవ్సరంలో ఎంపీసీ విభాగంలో జి.అమృత వర్షిణి 467, జి.హసిని 467, టి. కీర్తన్ 464, బైపీసీలో హఫీసాయామిన్ 436, ఆర్.భువనకృతి 436, కె.శ్రీమాన్ 432, సీఈసీలో కె.సాహితీ 476, జి.అనిరుధ్ 476 మార్కులు సాధించారు. కాగా కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఆకుల శ్రీనివాస్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో...

ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఓ.యశ్వంత్ 465, ఆర్.మోక్షిత్ 456, ఎస్.రుషికేష్ 455, బైపీసీలో ఎం.దీక్షిత్‌గౌడ్, సీఈసీ విభాగంలో ఆర్.అక్షయ 450, తస్మీయా ఫాతిమా 440, ఎం.డి.సాహిల్ 437 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఇ.నవ్యశ్రీ 990, సిహెచ్ సాత్విక 983, ఎ.అక్షితరెడ్డి 980, ఎం.హన్సిక 980, బైపీసీలో బి.భావన తేజస్వీ 959, సీఈసీలో ఎస్.అభినయశ్రీ 914 మార్కులు సాధించారు. కళాశాల ఆవరణలో విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ నాగండ్ల రవికుమార్, డైరెక్టర్ జమున, ప్రిన్సిపాల్ వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సనాసుహాన 904, బైపీసీలో ఎండి షిఫా 973, సీఈసీలో కె.సిరి 927, ప్రథమ సంవత్సరంలో ఎంపీసి డి.శ్రీవాణి 451, బైపీసీలో ఎండి కరీమా 424, సీఈసీలో జి.ఆశ్రిత 427, హెచ్ఈసీలో స్ఫూర్తి 486, సీజీఏలో మునాజ 493 మార్కులు సాధించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీలో జీ సంతోష్ 894, బైపీసీలో ఇ.అభిషేక్ 798, సీఈసీలో ఎస్‌డీ సానియా 756, హెచ్ఈసీలో డి.లక్ష్మణ్ 559, సీఈసీ యుఎంలో ఫౌజియా బేగం918 మార్కులు సాధించడంతో పాటు ఒకేషన్ గ్రూపుల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు.

ఓదెల : మండల కేంద్రంలోని మోడల్ కళాశాలకు చెందిన 79 మంది ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు గాను 72 మంది అధిక మార్కులతో 91 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఫిబ్రవరి 28 నుంచి మార్చి 14 వరకు నిర్వహించిన ఇంటర్ పరీక్షల ఫలితాలను బుధవారం విద్యాశాఖ ప్రకటించింది. ఈమేరకు ఓదెల మోడల్ కళాశాలకు చెందిన వి. అక్షయ ఇంటర్ సెకండియర్ బైపిసి లో 970 మార్కులతో ఉతీర్ణత సాధించి మండల టాపర్‌గా నిలి చారు. అలాగే అంజలి 848 మార్కులు సాధించింది. బైపిసి లో 15 మంది 100శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఎంపీసీలో 39 మంది ఉత్తీర్ణులు కాగా సిహెచ్. అద్విష 948 మార్కులు సాధించారు. అలాగే అమూల్య 903 మార్కులు సాధించింది. సిఇసిలో 18 మంది ఉత్తీర్ణులు కాగా, ఇందులో బి.స్వప్న 881 మార్కులు సాధించింది. అలాగే మొత్తం ఇంటర్ సెకండ్ ఇయర్ లో 79 మందికి 72 మంది ఉత్తీర్ణత సాధించగా, ఏడుగురు విద్యార్థులు మాత్రమే ఫెయిల్ అయ్యారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 75 మంది విద్యార్థులకు 52 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ లో ఫస్ట్ ఇయర్ 40 మంది విద్యార్థులకు 8 మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో కట్కూరి సిద్ధార్థ 902 మార్కులు, అలాగే బుర్ర అనూష 845 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రిన్సిపాల్ జావేద్, కల్పన అభినందించారు.

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని మల్యాల మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ఎంపీసీ రెండవ సంవత్సరం చదివిన తంగెళ్లపల్లి రాహుల్ 966 మార్కులు సాధించాడు. తంగెళ్ళపల్లి రాహుల్‌ను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

సుల్తానాబాద్ : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీవాణి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ బాలసాని శ్రీనివాస్, బండారి కమలాకర్ తెలిపారు.ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన సీహెచ్. శివకుమార్ ఎంపీసీలో 470కి 465 మార్కులు సాధించారు. రామునిపల్లికి చెందిన నేహావర్మ 462 మార్కులు, బైపీసీలో నజ్మీన్ 440కి 430 మార్కులు, నిధాకణమ్ 419 మార్కులు, సీఈసీలో సమ్రీన్ 478 మార్కులు, వీర్ల లక్ష్మి ప్రసన్న 462 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్ బైపీసీలో కాట్నపల్లికి చెందిన అవినాష్ 951 మార్కులు, ఎంపీసీలో సబీయా 941, ఖైజర్ 939మార్కులు సాధించారు. వీరందరినీ కళాశాల చైర్మన్ డాక్టర్ విజయ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక్, డైరెక్టర్ సుష్మ తదితరులు అభినందిస్తూ సత్కరించారు.

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సాధించారని ప్రిన్సిపాల్ శ్రీదర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ ఈశ్వర్ తేజ అనే విద్యార్థి ఎంపీసీ ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 928 మార్కులు, బి అఖిల బీపీసీ సెకండ్‌లో 891 మార్కులు, జే వమ్షిత సీఈసీ సెకండ్‌లో 826 మార్కులు, కె మాలతి హెచ్ఈసీలో 724 మార్కులు, డి శ్రావణి సీటీ సెకండ్‌లో 753 మార్కులు సాధించారన్నారు. ఇంటర్ మొదటి సంవత్సవర ఫలితాలలో ఏ నవీన్ కమార్ ఎంపీసీలో 427, అభిషేక్ బీపీసీలో 420, విజయ్ సీఈసీలో 360, ఎం నందిని హెచ్ఈసీలో 418 మార్కులు, ఓ సిద్దార్థ సీటీలో 470 సాధించారన్నారు.

సుల్తానాబాద్ కస్తూర్బా కళాశాలలో కూడా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ స్వప్న తెలిపారు. సీఈసీ ఫస్ట్‌లో సార్ల వైష్ణవి 467, ఎంపీహెచ్ డబ్ల్యూలో సందబోయిన సాయిప్రియ 486 మార్కులు సాదించింది. సెకండ్ ఇయర్ సీఈసీలో గుండా శ్రావ్య 881, ఎంపీహెచ్‌డబ్ల్యూలో తోటపల్లి మంజు 935, ఆత్రమ్ పూజ 934 మార్కులు సాధించారు.

గర్రెపల్లి సాంఘీక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో ఫస్ట్ ఇయర్‌లో 83 శాతం, సెకండ్ ఇయర్‌లో 84శాతం ఉత్తీర్ణత సాధించగా సీఈసీ విద్యార్థిని సుస్మిత 910 మార్కులు, అంజలి 900, ప్రణతి 843 మార్కులు సాధించారు. సీఈసీ ఫస్ట్‌ఇయర్ సీఈసీలో సంజన 482, మైథిలీ 475 మార్కులు సాధించారు.

ధర్మారం : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో విద్యార్థులు మంచి ప్రతిభను కనబర్చారు. బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ధర్మారంలోని ఆదర్శ కళాశాల విద్యార్థులు మంచి ఉత్తమ మార్కులు సాధించారు. ఆదర్శ కళాశాలలో ఇంటర్ ఎంపీసీలో ఏ. సాయిస్మృతి 979, జి. అంజలి 969,కె. నికిత 958, బైపీసీలో యు విద్య 917, బి. రుచిక 900, కె. సుమశ్రీ 869 మార్కులు సాధించారు. కాగా సీఈసీలో స్నేహశ్రీ 889, శ్రీయ 874, పల్లవి 850 మార్కులు సాధించగా వీరిని కళాశాలలో ప్రిన్సిపాల్ దీనాకుమారి అభినందించారు. అదేవిదంగా మల్లాపూర్ గురుకుల విద్యాలయంలో ఎంపీలో ఎన్ రేష్మ 968, పి. శరణ్య 954, బైపీసీలో ఎస్.అశ్మిత 989,పి. కీర్తన 966, మార్కులు సాధించారు. కాగా ధర్మారం జూనియర్ కళాశాలలో ఎంపీసీలో అజయ్ 875,బైపీసీలో సరిత 896మార్కులు సాధించారు.

మంథని : ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంథనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, గురుకుల కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో స్థానిక తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల(బాలుర)కళాశాలో మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో జెట్టి శ్రీనివాస్ 458, జె. సంతోష్ 446, రాజకుమార్ 441, బైపీసీ విభాగంలో ఎం. రామ్‌చరణ్ 372, అజయ్ 351మార్కులు సాధించగా, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బౌతు అభిషేక్ 956, విద్యాచరన్ 895, అభిలాష్ 894, బైపీసీ విభాగంలో ఎల్. పవన్‌కుమార్ 893, అజయ్ 867, మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. స్థానిక తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఆర్. వైష్ణవి 441, సీహెచ్. సాహిత్య 441, సౌజన్య 430, బైపీసీ విభాగంలో ఎన్. హర్షిత 432, ఎం. లిపిక 432, బి. మనూష 432, కే. గ్రాసి 430, మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో అక్షిత్972, లతదేవి 935, బైపీసీ విభాగంలో సానియా 980, నైనాంజుమ్ 975 మార్కులు సాధించగా, కళాశాలలో మొదటి సంవత్సరంలో 73 శాతం, ద్వితీయ సంవత్సరంలో 95 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ ఆస్మాజాబీన్ తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వర్షిత 414, అర్చన 414, బైపీసీలో రక్షిత 405, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బిందు 927, బైపీసీ విభాగంలో ఎ. కావేరి 947 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ కవిత వెల్లడించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు ప్రత్యేకంగా అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో ట్రినిటి హవా

పెద్దపల్లి కల్చరల్ ఏప్రిల్ 24 : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం ఫలితాలలో జిల్లా కేంద్రానికి చెందిన ట్రినిటి జూనియర్ కళాశాలలో విద్యార్థులు అత్యంత ప్రతిభను చాటుకున్నారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు తీగల రవళి 468 శ్రీరాముల మేఘన 467 సిరి చందన ఓరుగంటి 467 ఈ రాంనాజ్ 467 సాయిసమిత కారింగుల 466 మార్కులు సాధించారు. బైపిసి మొదటి సంవత్సరం విభాగంలో 440 మార్కులకు రోషిని జయంతి 436, కీర్తన పోతాని 432, శ్రీలక్ష్మి మౌన్యా 430, అలాగే సిఇసి విభాగంలో 500 మార్కులకు గాను రామాత్ మహిమ 476 ,ఏక్తా జైన్ 474 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు కాన్సర్ ఉమెన్ 988, దాడి నికిత 987, వేముల అశ్విత 986 అలాగే బైపిసిలో 1000 మార్కులకు రిదాహ ర్మెన్ 990, సీఈసీ విభాగంలో కొయ్యడ వర్షిని 1000 మార్కులకు 959 మార్కులు సాధించారు. కాగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులందరినీ ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, ట్రినిటి కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందించారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన ట్రినిటి విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

గాయత్రీ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఇంటర్మీడియట్ ఫలితాలలో గాయత్రి జూనియర్ కళాశాల (పెద్దపల్లి) విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి మెరుగైన ఫలితాలను సాధించారు. ఈ ఫలితాలలో మొదటి సంవత్సరం విద్యార్థిని కీసర స్పందన బైపిసి విభాగంలో రాష్ట్రస్థాయి మార్కులతో(435/440) ప్రతిభను చాటింది. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో బొద్దుల అజయ్ (457/470) ,బైరి హ్రిద్య (453/470) మరియు సిఈసి విభాగంలో అయోష అల్మాస్(439/500)మరియు ద్వితీయ సంవత్సరం సిఈసివిభాగంలో రాహుల్ రావు (967/1000), బైపిసి విభాగంలో ఈడ లక్ష్మీప్రసన్న (938/1000) సత్తా చాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

పార్లమెంటు ఎన్నికల్లో స్థానికులకే ఓటు వేయాలి

- బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసే



నామినేషన్ దాఖలు చేస్తున్న బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసే

పెద్దపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పార్లమెంటు ఎన్నికల్లో స్థానికులకే ఓటు వేయాలని బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసే కోరారు. ఆయన బుధవారం తన సతీమణితో పాటు బీజేపీ నాయకులు ఎస్ కుమార్, అమరేందర్ రావుతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ మళ్లీ కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కానున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన అభ్యర్థులకు ఓట్లు వేయవద్దని, స్థానికులను గుర్తించి ఓటు వేయాలన్నారు. కేంద్రంలో సుస్థిర పాలన బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గొమాసే శ్రీనివాస్ కోరారు.

ఆరో రోజు 12 నామినేషన్లు దాఖలు

పెద్దపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి బుధవారం 12 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసే, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున ఇరుగురాల భాగ్యలక్ష్మి, యువతరం పార్టీ నుంచి చిలుక ఆనంద్, స్వతంత్ర అభ్యర్థులుగా రాచర్ల రాజేశం, నీరటి శంకర్, నూకల నవీన్, దుర్గం రాజ్ కుమార్, కుర్మ మహేందర్, మోటం రవీందర్, బూడిద తిరుపతి, కాశి సతీష్ కుమార్, చందనగిరి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటివరకు 41 మంది అభ్యర్థులు 55 సెట్లలో నామినేషన్లు దాఖలు చేశారు. ఈనెల 25వ తేదీ నాటికి నామినేషన్ల ప్రక్రియ ముగియనున్నది.

రేపు వాహనాల బహిరంగ వేలం

మంథని, ఏప్రిల్ 24: స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో ఈనెల 26న జిల్లా ఎక్సైజ్ అధికారి ఆధ్వర్యంలో వాహనాలను బహిరంగ వేలం వేయనున్నట్లు మంథని సీఐ రమేష్‌కుమార్ బుధవారం తెలిపారు. వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన 6 ద్విచక్ర వాహనాలను బహిరంగ వేలం వేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు బహిరంగ వేలంలో పాల్గొనాలని, వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

హద్దురాళ్లు తొలగింపు

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 24 : మండలంలోని రాఘవపూర్‌లో అనుమతు లు లేకుండా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ హద్దురాళ్లను తొలగించారు. వెంట పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

ప్రైవేటు ఆసుపత్రుల్లో సీ సెక్షన్ ఆపరేషన్లు తగ్గించాలి : డీఎంహెచ్‌వో

పెద్దపల్లిటౌన్, ఏప్రిల్ 24: ప్రైవేట్ ఆస్పత్రుల్లో సీ సెక్షన్ ప్రసవాల సంఖ్య తగ్గించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నార్మల్ ప్రసవాలను ప్రోత్సహించాలని, సి సెక్షన్ 50 శాతం కంటే తక్కువ తగ్గించాలని, సరైన కారణం లేకుండా సి సెక్షన్ చేసిన డాక్టర్లపై చర్యలకు మెడికల్ కౌన్సిల్‌కు సిఫారసు చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, ఆల్లోపతి, ఆయుష్ సంబందిత ఆసుపత్రులు, క్లీనిక్ లు రిజిష్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిష్ట్రేషన్, రిన్యూవల్ చేయించుకోని ఆసుపత్రులలో రెగ్యులర్ గా కాని, కన్సల్టెంట్‌గా ఎవరైనా డాక్టర్లు పనిచేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకునే విధంగా మెడికల్ కౌన్సిల్‌కు సిఫారస్ చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, జిల్లా సందర్శనకు వచ్చు స్పెషలిస్టు డాకర్లు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చర్యలు

- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

పెద్దపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధానఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ఓటరు తుది జాబితా రూపొందించాలని, ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలు అందించాలని, ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పుల పంపిణీ కోసం నిర్దేశిత షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పులు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇంటి వద్ద నుంచి దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల ఓట్ల స్వీకరణకు అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలని, పక్కా షెడ్యూల్ రుపొందించి ఆ సమాచారం దరఖాస్తుదారులకు అందించాలన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్ధం చేయాలన్నారు. మే 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అరుణశ్రీ, ఆర్‌డీఓలు హనుమా నాయక్, బి గంగయ్య, డీపీ.ఓ ఆశాలత, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవస్థలు సక్రమంగా పనిచేసేలా చర్యలు

- లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిమాయం : మంత్రి శ్రీధర్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

కమాన్‌పూర్, ఏప్రిల్ 24 : చట్టాన్ని చుట్టంలా చేసుకొని మర్డర్లు చేసి తిరుగుతున్నారని, చట్టం ఎవరికి చుట్టం కాదని, వ్యవస్థలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడితో పాటు నాయకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిమాయంగా మారిందన్నారు. ఆ డబ్బులతో రాష్ట్ర వ్యాప్తంగా అందరికి రేషన్ కార్డులు, డబుల్ బెడ్రూం ఇళ్లు అనేక సంక్షేమ పథకాలు వచ్చేవన్నారు. ఓడేడ్ బ్రిడ్జి కూలిపోయిందని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ కమిషన్‌లకు కక్కుర్తి పడుతున్న వైనాన్ని వెలికితీస్తామని, ఎవరిని వదలమన్నారు. కాగా, మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, నాయకులు గడప కృష్ణమూర్తి, పిల్లి చంద్రశేఖర్, సుతారి రాజేందర్, నీల రాజయ్య, నక్క శంకర్, కాస రవిలతో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరగా వారికి మంత్రి శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే మండల కేంద్రంలో ఛత్రపతి శివాజి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. అనంతరం యువసేన సభ్యులను సత్కరించారు. యువసేన అధ్యక్షుడు జంగపల్లి సతీష్, మల్యాల నరేష్, చైతన్య, సాయి, సంతోష్, చందు, రాజు, సాయిలు ఉన్నారు.

ఘనంగా సీతారామ చంద్రస్వామి రథోత్సవం

గంగాధర, ఏప్రిల్ 24: గంగాధర మండలం గట్టు బూత్కుర్ సీతారామచంద్రస్వామి రథోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. గుట్టపై ఆలయం నుంచి ఉత్సవమూర్తులను రథంపై ఉంచి భక్తులు ఊరేగించారు. మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కంకణాల రాజ్‌గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రూ.7400 పలికిన పత్తి ధర

జమ్మికుంట, ఏప్రిల్ 24: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.7400 పలికింది. బుధవారం మార్కెట్ యార్డుకు 17మంది రైతులు 196క్వింటాళ్ల విడి పత్తి విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర రూ.7400, కనిష్ఠ ధర రూ.6400 చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు. గురువారం ఇల్లందకుంటలో చంద్ర రథోత్సవం సందర్భంగా మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించారు. తిరిగి శుక్రవారం మార్కెట్లో క్రయ విక్రయాలు ప్రారంభం కానున్నాయి.

ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు : వ్యక్తి అరెస్ట్

తిమ్మాపూర్, ఏప్రిల్ 24: మాజీ మంత్రి గంగుల కమలాకర్ వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నా అని ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి పలువురిని మోసం చేసిన వ్యక్తిని ఎల్ఎండీ పోలీసులు అరెస్టు చేసి డిమాండ్‌కు తరలించారు. ఎల్ఎండీ ఎస్సై చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పోరండ్ల గ్రామానికి చెందిన మామిడిపల్లి అనిల్ అనే వ్యక్తి తాను మాజీ మంత్రి గంగుల కమలాకర్ వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నా అని చెప్పి అదే గ్రామానికి చెందిన కొంద్ర అనిల్ నుంచి సుమారు 3లక్షల 36వేల రూపాయలు తీసుకున్నాడు. బాధితుడు ఎల్ఎండి పోలీసులను ఆశ్రయించాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న ఎల్ఎండి పోలీసులు నిందితుడు అనీల్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై చేరాలు తెలిపారు.

రోడ్లపై ధాన్యం ఆరబెట్టవద్దు

వీణవంక, ఏప్రిల్ 24: మండలంలోని వల్బాపూర్‌లో రోడ్డుపై ధాన్యం ఆరబెట్టిన రైతులకు ఎస్సై తిరుపతి అవగాహన కల్పించారు. రోడ్లపై రైతులు ధాన్యం ఆరబెట్టడంతో వాహనాలకు ఇబ్బంది కలుగుతోందని, ప్రయాణికులు కింద పడి గాయాలపాలవుతున్నారు. రైతులు తమకు అనుకూలమైన ప్రాంతల్లో కల్లాలు ఏర్పాటు చేసుకొని ధాన్యం ఆరబెట్టాలని సూచించారు. ప్రభుత్వ రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించాలని సూచించారు. ఎవరు రోడ్డుపై ధాన్యం పోయాకుడదని పోసిన రైతులు వెంటనే తీసివేయాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రమాదవశాత్తు యువకుడి మృతి

ఇల్లందకుంట, ఏప్రిల్ 24: మండలంలోని రాచపల్లి గ్రామ శివారులో బైక్ అదుపు తప్పి ప్రమాదవశాత్తు ఓ యువకుడు మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం జమ్మికుంట మండలంలోని గోపాలపూర్ గ్రామానికి చెందిన కంది శివ (19) ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామానికి పని నిమిత్తం వచ్చి తిరిగి బైక్‌పై వెళ్తుండగరాచపల్లి గ్రామ శివారులో బైక్ అదుపు తప్పి చెట్టును ఢీ కొనగా తలకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఒక్కగానొక్క కొడుకు గంట కిత్రమే తల్లిదండ్రులతో మాట్లాడి అంతలోనే మృతి చెందాడని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

చికిత్స పొందుతూ పెళ్లి కూతురు మృతి

మానకొండూర్, ఏప్రిల్ 24 : మండలంలోని గట్టుదుద్దెనపల్లి వద్ద కల్వర్టులోకి కారు దూసుపోయిన ప్రమాదంలో నూతన వధువు స్వాతితో సహా ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. కాగా వధువు స్వాతి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. ఈ నెల 21 హన్మకొండకు చెందిన దామెర తిలక్‌తో స్వాతి వివాహం జరగడంతో దైవదర్శనానికి తిలక్, స్వాతి, తిలక్ తల్లిదండ్రులు సురేందర్, కౌసల్య, పెళ్లి కూతురు చెల్లెలు విద్య కారులో వేములవాడకు వెళ్లారు. అనంతరం వేములవాడకు తిరిగి వస్తుండగా గట్టుదుద్దెనపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టులోకి కారు దూసుకపోయింది. ఈ ప్రమాదంలో ఐదుగురికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ స్వాతి మృతి చెందిందని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.

వేధింపులు భరించలేక వ్యాపారి ఆత్మహత్య

● ఐదుగురిపై కేసు నమోదు

ధర్మారం,ఏప్రిల్24: ధర్మారం మండలం నందిమేడారం గ్రామానికి చెందిన లైసెట్టి శంకరయ్య (55)అనే వ్యాపారి అదే గ్రామానికి చెందిన పలువురు వ్యక్తుల వేధింపులు భరించలేక మంగళవారం రాత్రి మామిడితోటలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం... నందిమేడారం గ్రామానికి చెందిన శంకరయ్య గత కొన్నేళ్లుగా ధర్మారంలో క్లాత్ మర్చంట్ దుకాణం నడుపుకుంటున్నాడు. మృతుడు శంకరయ్యకు నందిమేడారం గ్రామానికి చెందిన దేవి భూమయ్య రెండు లక్షల రూపాయలు తీసుకున్న అప్పు ఇవ్వాల్సి ఉంది. అయితే ఈ విషయంలో అదే గ్రామానికి చెందిన గడ్డం రాజిరెడ్డి, గడ్డం శ్యాంసుందర్‌రెడ్డి దేవి కొమురేష్, సందినేని పవన్, సామంతుల నర్సింగంలు వేధింపులకు గురిచేశారు. వీరి వేధింపులు భరించలేక మానసికంగా కంగిపోయి తన భర్త మామిడి తోటలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని భార్య విజయ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఐదుగురిపై బుధవారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

విద్యుత్‌తీగ తగిలి రైతు మృతి

మంథని, ఏప్రిల్ 24: అడవి పందుల వేట కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగ తగిలి ఓ రైతు ప్రాణాలు కోల్పోయాడు. బిట్టుపల్లి గ్రామానికి చెందిన జెట్టి కృష్ణ (35) అనే రైతు అడవి పందుల వేట కోసం వేసిన విద్యుత్ తీగలు తగిలి మంగళవారం రాత్రి మృత్యువాడ పడ్డారు. ఇదే గ్రామానికి చెందిన తోట మల్లయ్యతో కలిసి వ్యవసాయ పనులు ముగించుకొని పొలం నుంచి రాత్రి ఇంటికి వస్తుండగా ఘటన జరిగింది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.

ఎన్టీపీసీలో రూ 7.95 లక్షలు స్వాధీనం

జ్యోతినగర్, పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 24 : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఎన్టీపీసీలోని మేడిపల్లి సెంటరులో బుధవారం సాయంత్రం కల్లెపల్లి ఓదెలు అనే వ్యక్తి నుంచి 7,95,960 రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వ్యాపార లావాదేవీల కోసం ఈ నగదును ఇందిరమ్మకాలనీకి చెందిన కల్లెపల్లి ఓదెలు తీసుకెళ్తున్నట్లు తెలిసింది. అలాగే పెద్దపల్లి మండల సరిహద్దు గ్రామమైన అందుగులపల్లి శివారులో లక్ష రుపాయల నగదును పట్టుకున్నట్లు బసంత్‌నగర్ ఎస్ఐ స్వామి తెలిపారు. మంచిర్యాల జిల్లా నెన్నెల మండలానికి చెందిన రైతు ఇందూరి నారాయణ కరీంనగర్ నుంచి డబ్బులతో వాహనంలో వెళ్తుండగా అందుగులపల్లిలో వాహనాలు తనిఖీ చేయగా రైతు వద్ద రూ.లక్ష లభ్యమయ్యాయి. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో డబ్బులు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

బుగ్గారం ఏప్రిల్24:కారు అదుపు తప్పి చెట్టును ఢీకొన్న సంఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. బుగ్గారం మండలంలోని చిన్నాపూర్ వద్ద బుదవారం ఉదయం 9.30కి చోటు చేసుకుంది. పోలిసులు, స్థానికుల సమాచారం మేరకు కామారెడ్డికి చెందిన ఐదుగురు వ్యక్తులు కొండగట్టు అంజనేయస్వామి దర్శనానికి వెళ్లారు. అనంతరం ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వస్తున్నారు. ఈ క్రమంలో వారు ప్రయానిస్తున్న ఆల్టో కారు చిన్నాపూర్ వద్ద అదుపు తప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లి చెట్టును ఢీకొంది.అదే సమయంలో గోనె రాజయ్య, కల్లూరి కిషోర్‌ను కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. కారులో ప్రయానిసున్న కందుల గాంగరం,మిగిలాబాయ్ అనే ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా అందులోనే ప్రయానిస్తున్న మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

పురుగుల మందుతాగి ఒకరి ఆత్మహత్య

ఇల్లంతకుంట, ఏప్రిల్ 24: మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన ల్యాగల జలపతి (33) అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై రాజుగౌడ్ వివరాల ప్రకారం జలపతి కొంత కాలం ఉపాధికోసం విదేశం వెళ్లాడు. దాదాపు రూ.6 లక్షల వరకు అప్పులు అయ్యాయి. దీనితో జీవితంపై విరక్తిచెంది మంగళవారం రాత్రి క్రిమిసంహారక మందుతాగాడు. అపస్మారక స్థితిలో ఉండగా సిరిసిల్ల ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.


మహిళ ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 24 : కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌లో నివాసం ఉంటున్న పాపయ్యగారి సుధారాణి(43) అనే మహిళ ఆత్మహత్య చేసుకుందని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు. సుధారాణి మనస్పర్థల కారణంగా బుధవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని పోలీసులు తెఇపారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

పురుగుల మందుతాగి ఒకరి ఆత్మహత్య

ఇల్లంతకుంట, ఏప్రిల్ 24: మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన ల్యాగల జలపతి (33) అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై రాజుగౌడ్ వివరాల ప్రకారం జలపతి కొంత కాలం ఉపాధికోసం పరదేశం వెళ్ళాడు. అక్కడ కలిసి రాకపోవడంతో దాదాపు రూ 6 లక్షల వరకు అప్పులు అయ్యాయి. దీనితో జీవితంపై విరక్తిచెంది మంగళవారం రాత్రి క్రిమిసంహారక మందుత్రాగాడు. అపస్మారకస్థితిలో ఉండగా సిరిసిల్ల ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతునికి బార్య, కుమార్తె, కుమారుడు ఉన్నాడు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బ్యాంక్ ఉద్యోగి ఆత్మహత్య


అనూష(ఫైల్)

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 24: అదృశ్యమైన యూనియన్ బ్యాంక్ ఉద్యోగి పుల్లూరి అలియాస్ చాకిలం అనూష(32) మానేరు జలాశయంలో శవమై తేలింది. రెండో టౌన్ పోలీసుల వివరాల ప్రకారం.. యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా జ్యోతినగర్ బ్రాంచిలో మంగళవారం ఉదయం 10 గంటలకు విధులకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఆమె భర్త ఉంశీకృష్ణ ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కరీంనగర్ రెండో టౌన్ పోలీసులు అదృశ్యం కింద కేసు నమోదు చేశారు. బుధవారం ఎల్ఎండీ డ్యాం వద్ద ఆమె ద్విచక్ర వాహనం, చెప్పులు కనిపించటంతో చుట్టుపక్కల వెతకగా, సీసీ కెమెరాలు పరిశీలించగా డ్యాంనీటిలో ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడైంది. ఆమె తన మానసిక పరిస్థితి బాగా లేనందున డ్యామ్‌లో పడి ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఒకరి ఆత్మహత్య

కోల్‌సిటీ, ఏప్రిల్ 24: సింగరేణిలో ఉద్యోగాలు పెట్టిస్తామని ఓ బ్రోకర్ వద్ద మధ్యవర్తిగా ఉండి పనులు కాకపోవడంతో డబ్బులు ఇచ్చిన వారు మధ్యవర్తిపై ఒత్తిడి తేవడంతో అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. ఉమ్మడి వరంగల్ జిల్లా మల్లారెడ్డిపల్లెకు చెందిన చందా ప్రసాద్ (44) కుటుంబం కొన్నేళ్లుగా గోదావరిఖని సీతానగర్‌లో నివాసముంటుంది. ప్రసాద్ మేకల వ్యాపారం చేసుకుంటున్నాడు. హసన్‌పర్తి సమీపంలోని మల్లారెడ్డిపల్లికి చెందిన మేకల యుగంధర్ అనే వ్యక్తి సింగరేణిలో తనకు ఉన్నతాధికారులు పరిచయం అని, నేరుగా ఉద్యోగం పెట్టిస్తానంటూ ప్రసాద్ ఇంటి పొరుగునే గల పుట్ట సతీష్ అనే వ్యక్తిని నమ్మించాడు. 2014లో ఉద్యోగం కోసం రూ.3లక్షలు యుగంధర్ సతీష్‌వద్ద తీసుకున్నాడు. మేకల యుగంధర్, చందా ప్రసాద్ ఒకే గ్రామం కావడంతో ఈ డబ్బులకు ప్రసాద్ మధ్యవర్తిగా ఉన్నాడు. యుగంధర్ సింగరేణిలో సతీష్‌కు పని పెట్టించకపోగా డబ్బులు వాపసు ఇవ్వకుండా చేతులెత్తేశాడు. దీంతో సతీష్ కుటుంబం పలుమార్లు ప్రసాద్‌ను డబ్బుల కోసం ఒత్తిడి తెచ్చింది. ఈ క్రమంలో ఈ నెల 22న రాత్రి 9.30గంటలకు పుట్ట సతీష్, అతని భార్య మౌనిక, తల్లి మాలమ్మ ప్రసాద్ ఇంటికి వచ్చి మధ్యవర్తిగా ఉన్నందుకు డబ్బులు ఇవ్వు లేకపోతే నువ్వు చావు అప్పుడు డబ్బులు అడగమంటూ అవమానకరంగా వేధించారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ప్రసాద్ ఈ నెల 23న రాత్రి సుసైడ్ నోట్ రాసి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

దీక్షాపరులతో కిక్కిరిసిన కొండగట్టు

● ముగిసిన జయంతి ఉత్సవాలు

మల్యాల, ఏప్రిల్ 24: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో సోమవారం ప్రారంభమైన హన్‌మాన్ చిన్న జయంతి ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. మంగళవారం అర్ధరాత్రి దాదాపుగా లక్ష వరకు దీక్షాపరులు అంజన్న సన్నిధిలో మాలవిరమణ చేశారు. దీక్షాపరులతో కొండగట్టు కిక్కిరిసింది. ఘాట్‌రోడ్డు, మెట్ల మార్గం, దిగువ కొండగట్టు, దొంగలమర్రి ప్రాంతం భక్తులతో రద్దీగా మారాయి. దీక్షవిరమణ మండపంలో మాల విరమణ చేసిన భక్తులు అంజన్నను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది. కొండగట్టు అంజన్నకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు, దీక్షాపరులు తిరుగుపయనమయ్యారు. ఈవో చంద్రశేఖర్, సీఐ నీలం రవి, పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పర్యవేక్షించారు.


తిరిగివెళ్తున్న భక్తులు


పుష్కరిణి వద్ద భక్తులు


ఆలయం వద్ద అంజన్న భక్తులు

● ఉత్సవాలు విజయవంతం

కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు కలెక్టర్ షేక్ యస్మీన్‌భాష, ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారుల సహకారంతో విజయవంతంగా ముగిశాయని ఈవో చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఉత్సవాలు విజయవంతంగా ముగియడం పట్ల ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు రెండు లక్షలకు పైగా భక్తులు తరలివచ్చినట్లు తెలిపారు.

● చిన్న జయంతి ఆదాయం రూ.1.54 కోట్లు

చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా లక్షలాది భక్తులు తరలిరాగా దేవస్థానంకు రూ.1,54,13,395 సమకూరినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు. గతేడాది చిన్న జయంతికి రూ.1,45,65,445 రాగా ఈ సారి కాస్త పెరిగింది. దీక్ష విరమణ ద్వారా గత ఏడాది రూ.35.83లక్షలు రాగా ఇప్పుడు రూ.36,60,600, కేశఖండనం టికెట్ల ద్వారా గత ఏడాది రూ.12,04,800 రాగా ఇప్పుడు రూ.12,01,550, ప్రత్యేక దర్శనం ద్వారా గత ఏడాది రూ.11,65,400రాగా ప్రస్తుతం రూ.16,52,300 ఆదాయం వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. గత సంవత్సరం రూ. 71,92,700 విలువైన లడ్డు విక్రయాలు జరుగగా ఈసారి రూ. 74,12,825, గత ఏడాది రూ. 14,19,525 పులిహోర విక్రయాలు జరుగగా ఇప్పుడు రూ.14,86,120 విలువైనవి జరిగినట్లు వివరించారు.

●నేటి నుంచి అర్జిత సేవలు ప్రారంభం

అంజనేయ స్వామి సన్నిధిలో గురువారం నుంచి అర్జిత సేవలను యధావిధిగా ప్రారంభిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. వాహన పూజలు, అభిషేకాలు, వ్రతాలు యధావిధిగా ఉంటాయని తెలిపారు.

యూనిక్ ఏజెంట్లపై కేసు

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 24: డిపాజిట్‌దారులకు సకాలంలో డబ్బులు చెల్లించనందుకు యూనిక్ ఎస్ఎంసిఎస్ అనే సంస్థ ఏజెంట్లపై కేసు నమోదు చేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం తెలిపారు. సిరిసిల్ల పట్టణంలో గల యూనిక్ అనే సంస్థలో విడతలవారీగా డబ్బులు కట్టి టర్మ్ ముగిసిన తర్వాత డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేయడంతో ఆ సంస్థకు చెందిన ఇద్దరు ఏజెంట్లపై ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదుచేశామన్నారు. యూనిక్ సంస్థలో డిపాజిట్ పెట్టి మోసపో యినవారెవరైనా ఉంటే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన దీకొండ సునీల్ అనే వ్యక్తి యూనిక్ సంస్థలో ఏజెంట్‌గా పనిచేస్తూ అదే గ్రామానికి చెందిన జక్కు లక్ష్మి వద్ద నెలకు రూ.2వేలు వసూలు చేసి 49నెలలు వరకు చెల్లించిన దానికి అదనంగా డబ్బులు వస్తాయని నమ్మించాడన్నారు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన పొన్నం సరిత అనే మహిళను ఏజెంటుగా పెట్టుకొని అగ్రహారం, పోతిరెడ్డిపల్లి గ్రామాలలోని 800మందికి పైగా సభ్యులను చేర్పించారన్నారు. జక్కుల లక్ష్మి అనే మహిళ ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఫిర్యాదు మేరకు సునీల్, సరితలపై కేసు నమోదు చేశామన్నారు.

ఈతకు వెళ్లి తండ్రీ కొడుకులు మృతి

● గుండ్లపల్లిలో విషాదం

గన్నేరువరం/తిమ్మాపూర్, ఏప్రిల్ 24: సరదాగా ఈత నేర్చుకునేందుకు వెళ్లి నీటిలో మునిగి మృతి చెందిన తండ్రీ కొడుకుల విషాద సంఘటన కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లిలో చోటుచేసుకుంది. మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఓ ప్రైవేటు స్కూల్ కరస్పాండెంట్ చాడ రంగారెడ్డి(46) తన ఇద్దరు కుమారులకు ఈత నేర్పేందుకు బుధవారం తిమ్మాపూర్ మండలం వచ్చునూర్ గ్రామశివారులోని లోయర్ మానేరు డ్యాం వద్దకు వెళ్లారు. పెద్ద కొడుకు ఒడ్డు మీద ఉండగా తన చిన్న కొడుకు ఓమో జయః చైతన్యానంద(9)తో కలిసి రంగారెడ్డి నీటిలోకి దిగాడు. ఈత కొట్టే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు తండ్రీ కొడుకులు ఇద్దరూ నీటిలో మునిగి మృతి చెందారు. తన కళ్లముందే తండ్రి, తమ్ముడు నీటిలో మునగడంతో పెద్ద కొడుకు అక్కడ ఉన్న జాలర్లను పిలవడంతో వారు నీటిలో మునిగిన ఇద్దరి మృతదేహాలను వెలికితీసి ఒడ్డుకు చేర్చారు. తండ్రీ కొడుకు మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గుండ్లపల్లిలో గత 15 సంవత్సరాలుగా ఎస్ఆర్‌కె పాఠశాలను ఒకటి నుంచి పదవ తరగతి వరకు నిర్వహిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన సారు ఇకలేరన్న వార్త విద్యార్థులను, తోటి ఉపాధ్యాయులను తీవ్ర విషాదానికి గురిచేసింది.


చాడ రంగారెడ్డి(ఫైల్)


చైతన్యానంద(ఫైల్)

మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తిమ్మాపూర్ సిఐ స్వామి తెలిపారు.

ఒకే చితిపై తండ్రీ కొడుకుల అంత్యక్రియలు

గుండ్లపల్లిలో విషాదం

మానేరు డ్యామ్ నీటిలో మునిగి మృత్యువాత పడిన తండ్రి కొడుకుల అంత్యక్రియలు బుధవారం సాయంత్రం జరిగాయి. ఒకే చితిపై తండ్రీ కొడుకుల మృతదేహాలను ఉంచి పెద్ద కుమారుడు చితికి నిప్పు పెట్టాడు. ఈ హృదయ విదారకమైన సంఘటనను చూసిన గుండ్లపల్లి గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎస్ఆర్‌కె పాఠశాల వ్యవస్థాపకుడుగా మండలంలోని ప్రజలకు రంగారెడ్డి సుపరిచితుడు. తండోపతండాలుగా ఆయన అంతిమయాత్రలో చిన్న పెద్ద తేడా లేకుండా పాల్గొన్నారు.

వేములవాడ ఆలయ ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు

● 2021లో విజిలెన్స్ బృందం తనిఖీలు ● రెండేళ్ల అనంతరం 12 మంది ఉద్యోగులపై చర్యలు ● ఈవోపైనా చర్యలకు సిఫారసు

వేములవాడ, ఏప్రిల్ 24: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆలయ ఖజానాకు గండికొట్టిన రాజన్న ఆలయంలోని పలువురు ఉద్యోగులపై అధికారులు క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానంలో అధికారులు, ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, విధులకు సక్రమంగా హాజరుకాకపోవడం, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్ల లడ్డూ ప్రసాదాల తయారీ, గోదాం నిర్వహణ, వసతి గదుల కేటాయింపు, సానిటేషన్ నిర్వహణ వంటి పనులలో శ్రీస్వామివారి సొమ్ము పక్కదారి పడుతోందని అందిన ఫిర్యాదుల మేరకు 2021 అక్టోబరులో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం అధికారులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా తాము గుర్తించిన లోపాలు, అక్రమాలు, ఆలయ ఖజానాకు జరిగిన నష్టం వంటి వాటిని వివరిస్తూ ఇందుకు బాధ్యులైన ఉద్యోగులపై తగిన చర్యలు తీసుకోవాలని సిఫారసు చేస్తూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఈ మేరకు 12 మంది ఆలయ ఉద్యోగులు, ఒక నాయిబ్రాహ్మణుడిపై చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అప్పటి కమిషనర్ వి.అనిల్ కుమార్ 2022 ఏప్రిల్ నెలలో ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇంతకాలం ఆ ఆదేశాలను పాటించని ఆలయ అధికారులు రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో దేవాదాయ శాఖకు కొత్త కమిషనర్ రావడంతో ఉద్యోలపై చర్యలకు ఉపక్రమించారు. ఇందులో ఆలయంలోని ముగ్గురు సహాయ కార్యనిర్వహణాధికారులు, నలుగురు పర్యవేక్షకులు, ఒక సీనియర్ అసిస్టెంట్, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ఇద్దరు అవుట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటు కల్యాణకట్టలో పనిచేసే ఒక క్షురకుడితో కలిపి మొత్తం 13 మందిపై చర్యలు తీసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవరిహించారంటూ ముగ్గురు ఏఈఓలకు ఏడాది పాటు ఇంక్రిమెంట్ నిలిపివేయగా, ఇక లడ్డు ప్రసాదం విభాగంలో పనిచేసిన పర్యవేక్షకుడి నుంచి ఒక లక్ష 88 వేల రూపాయలను, జూనియర్ అసిస్టెంట్ నుండి 80 వేల రూపాయల రికవరీకి ఆదేశిస్తూ ఈ మొత్తాన్ని 15 రోజుల్లో చెల్లించాలని గడువు విధించడంతో పాటు ఇంక్రిమెంట్ ఎందుకు నిలిపివేయరాదో సమాధానం చెప్పాలంటూ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గోదాంలో సరుకుల నిల్వలలో వ్యత్యాసం ఉన్నందున సంబంధిత సూపరింటెండెంట్ నుంచి 21 వేల రూపాయలను రికవరీకి ఆదేశించడంతో పాటు ఇంక్రిమెంట్ ఎందుకు కట్ చేయరాదో సమాధానం ఇవ్వాలని నోటీస్ జారీ చేశారు. నందీశ్వర వసతి గదుల సముదాయంలో అద్దె గదులను రెన్యువల్ చేయకపోవడంతో పాటు వీఐపీల పేరిట గదులు ఇస్తున్నట్లు రికార్డులలో నమోదు చేసి ఆలయ ఖజానాకు గండి కొట్టినట్లుగా గుర్తించి ఇందుకు సంబంధించి కాంట్రాక్టు ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదే విభాగానికి సంబంధించిన సూపరిండెంట్, జూనియర్ అసిస్టెంట్లు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ఉందని గుర్తించి ఇద్దరికీ ఇంక్రిమెంట్ కట్ చేశారు. శానిటేషన్ విభాగంలో రికార్డుల సక్రమంగా నిర్వహణ లేనందున సంబంధిత సీనియర్ అసిస్టెంట్‌కు ఇంక్రిమెంట్ నిలిపివేశారు. కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకునే సమయంలో భక్తుల వద్ద అధికంగా డబ్బులు వసూలు చేసిన ఓ క్షురకుడిని తొలగించారు. కళ్యాణకట్టలో సూపరింటెండెంట్‌కు మెమో జారీ చేశారు. పీఆర్‌వో కార్యాలయాన్ని ఆలయ ఈవో, ఏఈవో స్థాయి అధికారి స్వయంగా పర్యవేక్షించాల్సి ఉండగా, కింది స్థాయి సిబ్బందికి వదిలేయడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని, వీఐపీల పేరిట శాలువాలు, లడ్డూ ప్రసాదం, దర్శనం టికెట్లు దుర్వినియోగం చేసినట్లు గుర్తించారు. ఇదిలా ఉండగా, ఈ మొత్తం వ్యవహారంలో ఆలయ ఈవో డి.కృష్ణ ప్రసాద్ నిర్లక్ష్యం ఉందని, విధుల నిర్వహణ, ఆలయ పాలన విషయంలో సరైన రీతిలో స్పందించలేదని విజిలెన్స్ విభాగం అధికారులు ఆయనపై కూడా క్రమశిక్షణ చర్యలకు సిఫారసు చేశారు. ఈ నేపథ్యంలో ఆలయ ఈవో స్థాయి అధికారిపై చర్యలు తీసుకుంటారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.


శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం

సుల్తానాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సస్పెన్షన్

సుల్తానాబాద్, ఏప్రిల్ 24: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ శాస్త్రినగర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 18న కళాశాలలో అందించిన అల్పాహారం వికటించడంతో 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై ఏబీవీపీ, దళిత సంఘాల నాయకులు ఆందోళనలు నిర్వహించారు. దీంతో కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి విచారణ జరిపారు. ఆయన అందించిన నివేదిక ఆధారంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సత్యప్రసాద్‌రాజ్‌ను సస్పెండ్ చేశారు. గురుకుల కళాశాల కేర్ టేకర్, అసిస్టెంట్ కేర్ టేకర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సస్పెన్షన్ కాలంలో ప్రిన్సిపాల్ సత్యప్రసాద్‌రాజ్‌ను అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలివెళ్లవద్దని, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ సీహెచ్ రామస్వామికి ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బొమ్మకల్ పంచాయతీ పరిధిలో పాత తేదీలతో ఇంటినంబర్లు

● పరారీలో కాంగ్రెస్‌పార్టీ కరీంనగర్ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్

● రూరల్‌ఠాణాలో చీటింగ్ కేసు నమోదు

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 24 : కాంగ్రెస్‌పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ పరారీలో ఉన్నాడు. ఆయన కోసం కరీంనగర్ రూరల్ పోలీసులు గాలిస్తున్నారు. రెండు ఫోన్‌లు స్విచ్ఛాఫ్ చేసి ఉన్నాయని పోలీసులు తెలిపారు. బొమ్మకల్ గ్రామపంచాయతీ పరిధిలో కొందరికి నకిలీ ఇంటి నెంబర్లు ఇచ్చాడనే ఫిర్యాదుపై కాంగ్రెస్‌పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జి, బొమ్మకల్ మాజీ సర్పంచ్ పురుమల్ల శ్రీనివాస్‌పై కరీంనగర్ రూరల్ ఠాణాలో ఈ నెల 19న చీటింగ్ కేసు నమోదైంది. శ్రీనివాస్‌తో పాటు గతంలో బొమ్మకల్ పంచాయతీ సెక్రటరీగా పనిచేసిన వాజీర్ అహ్మద్, పాత తేదీలలో ఇంటినెంబర్లు తీసుకున్న మరో ముగ్గురిపై పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. 2016కు సంబంధించిన వ్యవహారంలో బొమ్మకల్ గ్రామ పరిధిలోని ఒక స్థలంలో పాత తేదీలతో ఇంటి నెంబర్లు ఇచ్చి అవినీతికి పాల్పడ్డారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఖాజా రవికిరణ్, సందీప్‌లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విజిలెన్స్ పోలీసులు విచారణ జరిపి రాష్ట్ర చీఫ్‌సెక్రటరీకి ఇటీవల నివేదిక అందజేశారు. ఈ నివేదిక ఆధారంగా చీఫ్‌సెక్రటరీ జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేయగా అక్కడి నుంచి డీపీఎల్‌కు ఆదేశాలు వెళ్లాయి. డీపీఎల్ రాంబాబు ఫిర్యాదుతో కరీంనగర్ రూరల్ పోలీసులు పురుమల్ల శ్రీనివాస్, వాజీర్ అహ్మద్, మరో ముగ్గురిపై చీటింగ్‌తో పాటు పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఈ మేరకు నింధితుల కోసం వెతుకుతున్నట్లు సీఐ ఏ ప్రదీప్‌కుమార్ తెలిపారు.

పాము కాటుతో మహిళ మృతి

మల్లాపూర్, ఏప్రిల్, 24: మండలంలోని నడికుడ గ్రామంలో పాము కాటుతో భూక్య సునీత(33)అనే మహిళ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన భూక్య సునీత వ్యక్తిగత కారణాలతో నడికుడలోని తన అక్క గూగ్లవత్ కవిత ఇంటిలో గత కొంత కాలం నుంచి ఉంటున్నది. మంగళవారం రాత్రి భోజనం చేసిన తరువాత ఇంటి ముందు నేలపై పడుకుంది. బుధవారం వేకుజామున చీకట్లో పాము తన చేతిని కరించింది. వెంటనే గమనించిన సునీత కుటుంబ సభ్యులకు తెలపడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలు సునీత బంధువు అత్త భూక్యదేవ కరుణాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నకిలీ ధ్రువపత్రాలతో ఇంటి స్థలం కబ్జా

● నలుగురు నిందితుల అరెస్టు

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 24: నకిలీ ధ్రువ పత్రాలు సృష్టించి వాటినే నిజమైనవిగా చూపించి ఇంటి స్థలాన్ని కాజేయడమేగాక విక్రయదారులను బెదిరింపులకు గురిచేసి డబ్బు దోపిడీకి పాల్పడిన 18వ డివిజన్ కార్పొరేటర్ సుదగోని మాధవితో పాటు అతని భర్త కృష్ణగౌడ్, మున్సిపల్ ఆర్ఐ (సీనియర్ అసిస్టెంట్) జంకే శ్రీకాంత్, మున్సిపల్ బిల్ కలెక్టర్ కొత్తపల్లి రాజుతో సహా మొత్తం 12 మందిపై కొత్తపల్లి పోలీసుఠాణాలో కేసు నమోదు చేశామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఈ కేసులో నింది తులు నలుగురిని రిమాండ్‌కు తరలించామన్నారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ బ్యాంకు కాలనీకి చెందిన దొమ్మటి యుగంధర్ 2020 సంవత్సరం మార్చిలో రేకుర్తి సర్వే నెంబర్ 16లో 711 చదరపు గజాల ఇంటి స్థలాన్ని తన భార్య దొమ్మాటి లలిత పేరిట ప్రతిభ అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేసారు. ఆ ఇంటి స్థలంలో ఒక షెడ్‌ను నిర్మించుకుని మున్సిపల్ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారు. 2021 మార్చి 17న స్థానిక 18వ డివిజన్ కార్పొరేటర్ భర్త అయిన సుదగోని కృష్ణగౌడ్‌తో పాటు అతని అనుచరులైన గుడి రమణారెడ్డి, మహ్మద్ ఫెరోజుర్ రెహ మాన్, కాంపెల్లి రామాంజనేయులు మరి కొందరు యుగంధర్‌ను పిలిచి ఈ స్థలాన్ని ఎందుకు కొనుగోలు చేసావని, అది మా అధీనంలో ఉందని అదే రోజు సాయంత్రంలోగా 2 లక్షల రూపాయలు ఇవ్వకుంటే ఆ షెడ్‌ను జేసీబీతో కూల్చివేస్తామని బెదిరించారు. వారి బెదిరింపులకు స్పందించక పోవడంతో తెల్లవారేసరికి షెడ్‌ను ధ్వంసం చేసి నేల మట్టం చేసారు. తన భార్య సుదగోని మాధవి స్థానిక కార్పొరేటర్ అని వారి అనుమతి లేనిదే ఆ స్థలంలో ఇంటిని నిర్మించలేమని బెదిరింపులకు గురిచేసాడు. గత్యంతరం లేక అడిగిన 2 లక్షల రూపాయలకు గాను ఒక లక్ష యాభై వేల రూపాయలు ఇస్తానని ఒప్పుకున్న యుగంధర్ రెండు రోజుల్లో చెల్లించాడు. చెల్లించే సమయంలో ఇదే సుదగోని కృష్ణగౌడ్ ఆ డబ్బును తీసుకుంటూ, ఇంటి నెంబర్ కావాలంటే, ఇంటి నిర్మాణ అనుమతి ఇప్పిస్తానని, కానీ ఆ స్థలం ప్రతిభ అనే వ్యక్తికి చెందినది కాదని, రేవోజు లక్ష్మీరాజం అనే వ్యక్తిదని అతని నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి వస్తుందని తెలిపాడు. తరువాత ఇదే కృష్ణగౌడ్ గ్రామపంచాయతీ నుంచి ఇంటి నెంబరు, మున్సిపల్ ఆఫీసులో మ్యుటేషన్ చేసిన ప్రాపర్టీ ట్యాక్స్ పత్రము బాధితుడైన యుంగందర్‌కు ఇచ్చారు. మళ్లీ నిర్మాణపనులు చేపట్టగా అడ్డుకున్నారు. అక్కడ మొత్తం ఒక ఎకరం భూమి కృష్ణగౌడ్‌కు తెలిసిన రేవోజు లక్ష్మీరాజంకు చెందినదిగా ఆ స్థలాన్ని 1 కోటి 20 లక్షల రూపాయలకు అగ్రిమెంట్ చేసుకున్నాడని, ఆ స్థలం గుర్రం రాజిరెడ్డి పేరిట వున్నదని, ఆ స్థలం కావాలంటే గుంటకు 5 లక్షల రూపాయలు వారికి చెల్లించాలని లేదంటే ఆ స్థలంలో వారి అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణం చేపట్టనివ్వమని బెదిరింపులకు గురిచేశారు. ఆ స్థలంలో ఎలాంటి ఇళ్లు లేకున్నప్పటికీ మున్సిపల్ ఆర్ఐ శ్రీకాంత్, బిల్ కలెక్టర్ కొత్తపల్లి రాజు ఆ ఎకరం భూమిలో షెడ్లు ఉన్నట్లుగా చూపించి రేవోజి లక్ష్మీరాజంకు అనుకూలంగా నివేదిక ఇచ్చి. మున్సిపల్ నుంచి 14 ఇంటి నెంబర్లు మంజూరు చేయించి వాటి ఆధారంగా ఆ భూమిని లక్ష్మీరాజం, కృష్ణాగౌడ్ అనుచరులతో పాటు రాజేశ్వరిదేవి మరికొందరిపై, మొత్తం 14 డాక్యుమెంట్లు ఒకేరోజు తప్పుడు పత్రాలతో రేవోజి లక్ష్మీరాజం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశాడు. ఆ రిజిస్ట్రేషన్లపై లక్ష్మీరాజం కొడుకులు పరిపూర్ణాచారి, రాఘవాచారిలు తప్పుడు సాక్షి సంతకాలు చేశారని తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపల్లి పోలీసు ఠాణాలో మొహమ్మద్ ఫిరోజ్‌ఖాన్, కాంపెల్లి రామాంజనేయులు, జంకే శ్రీకాంత్, కొత్తపల్లి రాజు, రేవోజు లక్ష్మీరాజం సుధగోని కృష్ణగౌడ్, సుధగోని మాధవి, గుడి రమణారెడ్డి, గుర్రం రాజిరెడ్డి, రేవోజు పరిపూర్ణాచారి, రేవోజు రాఘ వచారిలపై వివిధ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి, నలుగురు నిందితులైన మొహమ్మద్ ఫిరోజ్‌ఖాన్, కాంపెల్లి రామాంజనేయులు,జంకే శ్రీకాంత్, కొత్తపల్లి రాజులను కోర్టులో హాజరు పరచగా, మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించారు. కొత్తపల్లి పోలీసులు నలుగురు నిందితులని జైలుకు తరలించారు.


నిందితులను కోర్టుకు తరలిస్తున్న సీఐ ప్రదీప్‌కుమార్

ఇంటర్ ఫలితాల్లో 'అల్ఫోర్స్' విద్యార్థుల ప్రతిభ




అల్ఫోర్స్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం టాపర్లను అభినందిస్తున్న విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 24: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులను సాధించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. ఐఏఈ, జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్, నీట్, ఎంసెట్ ఇలా ఏ పరీక్షలు నిర్వహించినా అందులో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుతమైన ర్యాంకులను సాధించడం గర్వ కారణంగా ఉందన్నారు. రాబోయే ఫలితాల్లో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు తమ సత్తాచాటుతారని నరేందర్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులతో కలిసి సన్మానించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ జూనియర్ ఇంటర్‌లో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకుగాను టి.శృతి 468, సిహెచ్.శ్రీహిత 468, వి.ప్రణవి 468, ఎ.శశిప్రీతమ్ 468, కె.వర్షిత్ 468, ఎస్.కార్తికేయ 468, కె.సృజల్ 468, టి.వర్షిత 468, ఎం.శ్రీవర్ష 468, పి.జి.ప్రియామృత 468, కె.వర్షిణి 468, ఇ.ప్రసన్న 468, ఎం.రుత్విక 468, జి.లక్ష్మిప్రసన్న468, కె. అభిలాష్ 468 మార్కులతో 16మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అగ్రగామిగా నిలిచారని అన్నారు. అలాగే 65 మంది విద్యార్థులు 467 మార్కులు, 117 మంది విద్యార్థులు 466 మార్కులు సాధించడం విశేషమని అన్నారు. బైపీసీ విభాగంలో 440 మార్కులకుగాను బి.నీలిమ 438 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలిచారని అన్నారు. ఎనిమిది మంది విద్యార్థులు 437 మార్కులు, 25 మంది విద్యార్థులు 436 మార్కులతో అద్భుత ప్రతిభను చాటి సంచలనంగా నిలిచారని కొని యాడారు. ఎంఈసీ విభాగంలో 500 మార్కులకుగాను టి.అఖిల్ 494 మార్కులతో అగ్రస్థానంలో నిలిచాడని అన్నారు. ఎం.సహస్ర రెడ్డి 493 మార్కులు, వి.అక్షయ్ వర్ధన్ 493 మార్కులు సాధించగా సీఈసీ విభాగంలో 500 మార్కులకుగాను ఎస్.సృష్టిత 492, బి.గ్రీష్మ 491 మార్కులు సాధించినట్లు తెలిపారు.

సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకుగాను కె.కార్తీకబాబు 993 మార్కులు, టి.సాహిత్య 993 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలిచారని అన్నారు. ఎల్.హర్షిత 992, బి.నిహారిక 992, ఎం.పల్లవి 991, డి.శివాంజలి 991, పి.విశ్వాణి 991, కె.మిశ్రా 991, ఎల్.అస్మిత 991, మారియామావిన్ 991, జి.ఉమాకాంత్ 991 మార్కులు సాధించారని అన్నారు. అలాగే మరో 20 మంది విద్యార్థులు 990 ఆపై మార్కులు సాధించడం విశేషమని అన్నారు. బైపీసీ విభాగంలో 1000 మార్కులకుగాను సి.హెచ్.నిఖిల్ 990, బి.అమిత 990, ఏ.శ్రీనిధి 990 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో విశిష్టస్థానంలో నిలిచారని సంతోషం వ్యక్తం చేశారు. ఎంఈసీ విభాగంలో 1000 మార్కులకుగాను ఎం.వినమ్రత 974 మార్కులు, జి.మహేశ్‌కుమార్ 974 మార్కులు, సీఈసీ విభాగంలో నిమ్రా ఆజ్మీ 978 మార్కులు, ఎం.నజీర్ 972 మార్కులు సాధించారని వి.నరేందర్‌రెడ్డి తెలిపారు.

'ట్రినిటి' విద్యార్థుల విజయదుందుభి




ట్రినిటి ప్రథమ, ద్వితీయ సంవత్సరం టాపర్లను అభినందిస్తున్న కళాశాల వ్యవస్థాపక చైర్మన్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 24: ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాల్లో కరీంనగర్, పెద్దపల్లి ట్రినిటి కళాశాలల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను బుధవారం ట్రినిటి కళాశాలలో ఫౌండర్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అభినందించారు. ఈసందర్భంగాదాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పటిష్టమైన ప్రణాళికతో నిష్ణాతులైన అధ్యాపకుల పర్యవేక్షణలో ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. కళాశాల చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ మా పూర్వ విద్యార్థి నందాల సాయికిరణ్ సివిల్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా 27వ ర్యాంకు సాధించి ఐఏఎస్‌గా నిలిచాడని అన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అద్భుత మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను బిరుపురి ప్రశాంత్ 992 మార్కులతో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారని అభినందించారు. ఎస్.అభినయ 991మార్కులతో రాష్ట్రస్థాయిలో తృతీయ, ఎస్.లహరి, పుట్టపాక శ్రీవిద్య, వాసాల శ్రీతేజీ, టి.ప్రవళిక, జి. మహాలక్ష్మి 990మార్కులతో రాష్ట్రస్థాయిలో నాల్గవస్థానంలో నిలిచారని అన్నారు, సుహీరా అశ్వాక్, ఎం.శ్రావ్య, టి.కీర్తన, ఆర్.శివాని, డి.సిగ్నద్ధశ్రీ, 989 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ఐదవ ర్యాంకులో నిలిచారని అన్నారు. ఖాన్సాఉమేమా, రోహిణి ప్రణయ్, జి.హర్షిత, ఎం.శృతి 988 మార్కులతో రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంకులో నిలిచారని అన్నారు. బైపీసీ విభాగంలో కొర్రి రాణి, మెమ్‌జబీన్.ఎం, రిదా హరమేయిన్ 990 మార్కులతో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచారని అభినందించారు. ఎస్.గంగశ్రీ 989 మార్కులతో మూడవ స్థానంలో, ఎ.వైష్ణవి, జె.హెమశ్రీ 987 మార్కులతో ఐదవ స్థానంలో, ఎస్.దేవికా కృష్ణన్, ఫాతిమా ఫర్హీన్ 986 మార్కులతో 6వ స్థానంలో, పి.దుర్గా భవాని, ఎల్.ప్రతిమ 985 మార్కులతో ఏడవ స్థానంలో నిలిచారన్నారు. ఎంఈసీ విభాగంలో గంగాధర సాగరిక 942 మార్కులు, సీఈసీ విభాగంలో దుర్గం సంజన 976, కొయ్యడ వర్షిణి 959, ఎం.డి.సమీర్ 956 మార్కులు సాధించారని తెలిపారు. ఫస్ట్‌ఈయర్ ఎంపీసీ విభాగంలో ఎ.యశ్వంత్, సిహెచ్.మణిదీప్, బి.వైశాలి, అసిఫియా నౌరిన్, జి.అజయ్, కె.సాత్విక్, తీగల రవళి 468 మార్కులతో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచారని అన్నారు. షిఫా షకీల్, బి.సాహితి, బి.శ్రావ్య, ఎస్.వైష్ణవి, బాలసాని వైష్ణవి, సున్నం సంజన, కొల్లూరి ప్రణతి, పెంట శ్రావ్య, బి.హితేష్ డి.మహేశ్, బొద్దు డేవిడ్ రాజ్, రాథోడ్ నవదీప్, శ్రీరాముల మేఘన, ఒరుగంటి సిరిచందన, ఇరామ్ నాజ్ 467 మార్కులతో రెండవ స్థానంలో నిలిచారని అభినందించారు. బైపీసీ విభాగంలో బిమరి సింధు 438 మార్కులతో ఫస్ట్ ర్యాంకు, జె.అంజని, సుమయ్య ఫాతిమా, అనీఖా ఇఫత్, తొర్రి ప్రసన్న, రామగిరి సృజన్‌కుమార్ 437 మార్కులతో సెకండ్ ర్యాంకు సాధించారని అన్నారు. బి.కావ్యశ్రీ, సిరికుందన.జి, కె.పల్లవి, అక్షర ఎం. పి.పావని, షిఫా మహవీన్, అఫియా తబుసమ్, జాదవ్ అశ్విని, రోషిని జయంతి 436 మార్కులతో థర్డ్ ర్యాంకులో నిలిచారని అన్నారు. సీఈసీ విభాగంలో గూడెం రమ్య 487, మేఘనాథ్ 485, ముస్కాన్ ఖానమ్ 482, సోఫియా సమీన్ 480 మార్కులు, ఎంఈసీ విభాగంలో రిషికా శర్మ 488 మార్కులు, గోపు నిత్యశ్రీరెడ్డి 470 మార్కులు సాధించారని తెలిపారు.

'ఎస్‌వీజేసీ' విద్యార్థుల సత్తా



టాపర్లను అభినందిస్తున్న ఎస్‌వీజేసీ డైరెక్టర్లు

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 24: శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల (ఎస్‌వీజేసీ) విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఎస్‌వీజేసీ విద్యార్థులు ఈ దీపిల్ (438) బైపీసీ, టి లిఖిత్‌గౌడ్ 467 ఎంపీసీ, ఎ వినయ్ 488 ఎంఈసీ, ఎం వైష్ణవి సిఇసి 481, టి కళ్యాణి 466, పి లిఖిత 466, ఎం స్ఫూర్తి 465, ఎస్ లావణ్య 465, సిహెచ్ తేజ రామ్ 465, కె అక్షర 463, కె కార్తీక్ 463, ఎస్ రక్షిత 463, ఎస్ వర్షిత 463, పి అనన్య 463 మార్కులు సాధించారు. వీరితో పాటు బైపీసీ విద్యార్థుల్లో ఇ దిలీప్ 438, ఇ హర్షిత 436, డి స్ఫూర్తి 435, కె రోహిణి 433, జె పద్మశ్రీ 433, ఎస్ రిషిత 433, ఇంటర్ రెండవ సంవత్సరంలో జి గణేష్ 989, జి సాయి భవన 988, జె హర్షిత 987, ఎ అంజుశ్రీ 986, ఎం శ్రీరామ్ 986లు మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఎస్‌విజెసి కళాశాల డైరెక్టర్స్ మహిపాల్, వరప్రసాద్, రామ్‌రెడ్డి, హరికృష్ణ, సంతోష్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ మోసపూరిత హామీలు : కొప్పుల

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 24: కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని, దీన్ని క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ సూచించారు. కాలనీలోని ఐదు డివిజన్‌ల ముఖ్యకార్యకర్తల సమావేశం బుధవారం జరిగిం ది. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షు డు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడారు. కార్పొరేటర్లు కిషన్‌రెడ్డి, తాళ్ళ అమృతమ్మ, బాదె అంజలీదేవి, నాయకులు మేడి సదానందం, స్టాలిన్ గౌడ్, దాసరి బాల రాజు, కుమార్‌నాయక్ పాల్గొన్నారు.

కన్నులపండువగా రథోత్సవం

జూలపల్లి, ఏప్రిల్ 24 : మండలంలోని పెద్దాపూర్ శివారులోగల శ్రీయోగా నందా లక్ష్మీనర్సింహస్వామి రథోత్సవం జాతర వేడుకలను బుధవారం ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్ట అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ వేడుకల్లో వేరువేరుగా పాల్గొన్నారు. ఆలయంలో పూజలు చేసి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కుల రవిందర్‌రెడ్డి, ఎండి బసీర్, కాడే సూర్యనారాయణ, ఎండి అతిక్‌పాషా, పాటకుల మహేష్, దాడి కుమార్, పాక అజయ్ పాల్గొన్నారు.

'శ్రీచైతన్య' విద్యాసంస్థల విజయభేరి



టాపర్లను అభినందిస్తున్న శ్రీచైతన్య కళాశాలల అధినేత ముద్దసాని రమేష్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 24: ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్‌రెడ్డి విద్యార్థులను సత్కరించారు. రెండో సంవత్సరం ఎంపీసీలో బూక్య హరిక 988, జి మహాలక్ష్మి 988, బైపిసి లో వివేక్ 987, ఎంఇసిలో టి హారిక 965, సిఈసి జె ప్రశాంత్ 972, మొదటి సంవత్సరంలో ఎంపీసీ నందు ఆర్ వైష్ణవి 468. జి శ్రీనిత్య బి వర్షిత్, బి అక్షర, ఎస్ విష్ణువర్ధన్‌లు 467 మార్కులు, 14 మందికి 466 మార్కులు, బైపీసీలో ఎస్ భార్గవి, ఎస్ మేఘనశ్రీ, ఎ అభ్యుదయ 436 మార్కులు సాధించారు. జి మధుహాసిని 435 మార్కులు, ఎంఈసీలో ఆర్ హాస్విక 473, సీఈసీలో ఎ మధుమిత 484 మార్కులు సాధించారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, మోహన్‌రావు, ఏజీఎం శ్రీనివాస్ అధ్యాపకలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 24 : రానున్న లోక్‌సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేలా ప్రతి ఒక్కరూ విధులు సక్రమంగా నిర్వహించాలని పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ స్థాయి సెక్టోరియల్ అధికారులకు ఈవిఎం, వివి ప్యాట్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య హజరై మాట్లాడారు. ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్న ఈవిఎంలు, వివిప్యాట్‌లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల తహసీల్దార్ యాకయ్య, జిల్లా మాస్టర్ ట్రైనింగ్ అధికారి రాంరెడ్డి, ఆగయ్య, కృష్ణరెడ్డి, సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

మంథనిలో..

మంథని, ఏప్రిల్ 24: పార్లమెంట్ ఎన్నికలను మంథని నియోజకవర్గంలో సక్రమంగా నిర్వహించడానికి రాజకీయ పార్టీల నేతలు,ప్రభుత్వ యంత్రాంగం సహకరించాలని మంథని ఆర్డీవో, ఏఆర్‌వో హనుమానాయక్ సూచించారు. బుధవారం తన చాంబర్‌లో ఎన్నికల నిర్వహణపై రాజకీయ నాయకులు, తహసీల్దార్లు, ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించారు.



ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన సీఎండీ

గోదావరిఖని, ఏప్రిల్ 24: సింగరేణి ఉద్యోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు సింగరేణి సీఎండీ బలరాంనాయక్ చెప్పారు. బుధవారం గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చశారు. పోస్ట్ ఆపరేటివ్, వార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో కార్డియో క్యాత్‌ల్యాబ్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని, దీని ద్వారా గుండె ధమనులు, గదులను దృశ్యమానం ద్వారా చేయడం జరుగుతుందని, డయోగ్నిస్టిక్ ఇమేజింగ్ పరికరాలతో కూడి పరీక్ష గదిని ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎండీ జీఎంలు చింతల శ్రీనివాస్, సూర్యనారాయణ, డీవైసీఎంవో కిరణ్‌రాజ్‌కుమార్, హెల్త్ ఆఫీసర్లు సుమన్, పద్మ ఉన్నారు.

ఉద్యోగులకు సురక్షితమైన మంచినీటిని అందించండి

సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు సురక్షితమైన మంచినీటిని అందించాలని సీఎండీ బలరాంనాయక్ జీఎంలకు సూచించారు. గోదావరిఖని గంగానగర్ వద్ద ఉన్న ఫిల్టర్‌బెడ్‌లను ఆయన తనిఖీ చేశారు. ఫిల్టర్‌బెడ్‌లో చేపడుతున్న క్లోరినేషన్ పద్ధతి, రా వాటర్, ఫిల్టర్ వాటర్, రోజువారి కెపాసిటీ గురించి చర్చించారు. సింగరేణి కాలనీలకు మంచినీటిని సరఫరా చేసేందుకు రూ.18కోట్ల వ్యయంతో 35ఎంఎల్‌డీ ర్యాపిడ్ గ్రావిట్ ఫిల్టర్‌ప్లాంట్ నిర్మాణాలు త్వరలోనే పూర్తి చేయనున్నట్టు చెప్పారు.

షాపింగ్ కాంప్లెక్స్ సమస్యను పరిష్కరించాలని

రామగిరి, ఏప్రిల్ 24: సింగరేణి ఆర్జీ-3 డివిజన్ పరిధి సెంటినరీకాలనీ షాపింగ్ కాంప్లెక్స్ సమస్యను పరిష్కరించాలని యాజమానులు మంత్రి శ్రీధర్‌బాబుకు బుధవారం విన్నవించారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఎంపీపీ ఆరెల్లిదేవక్క, నాయకులు వనంరాంచందర్‌రావు, తొటచంద్రయ్య, ముస్త్యాల శ్రీనివాస్, బర్లశ్రీనివాస్, మోత్కూరి అవినాష్, కాటంసత్యం, సంపత్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

- సీఎండీ బలరాంనాయక్ - రామగుండం రీజియన్ అధికారులతో సమీక్ష

గోదావరిఖని, ఏప్రిల్ 24: సింగరేణి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సింగరేణి సీఎండీ బలరాంనాయక్ అధికారులకు సూచించారు. బుధవారం ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలో రామగుండం-1, 2, 3, ఏఎల్‌పీ ఏరియాలకు చెందిన జీఎంలు, ఏజెంట్లు, ప్రాజెక్టు అధికారులతో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత, రవాణాపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియాల వారీగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలని, సకాలంలో ఓవర్ బర్డెన్‌ను తొలగించి బొగ్గు ఉత్పత్తి, రవాణాను త్వరితగతిన చేపట్టాలని కోరారు. యంత్రాలను 100శాతం సామర్థ్యంతో వినియోగించి బొగ్గు ఉత్పత్తిని వెలికితీయాలని, వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటినుంచే బొగ్గు ఉత్పత్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఆర్‌జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, ఆర్‌జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ, ఆర్‌జీ-3 జీఎం సుధాకర్‌రావు, పీఓ చంద్రశేఖర్, ఏజెంట్లు బానోతు సైదులు, చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ శ్రీధర్

ఓసీపీ-3లో పర్యటించిన సీఎండీ బలరాం

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 24: ఆర్జీ-2 పరిధిలోని ఓసీపీ-3 ప్రాజెక్టును బుధవారం సింగరేణి సీఎండీ బలరాం సందర్శించారు. ఓబీ పనులు నిర్వహిస్తున్న ఆర్వీఆర్ కంపెనీ వర్క్‌షాప్‌ని పరిశీలించారు. అనంతరం బేస్‌వర్క్‌షాప్, ఎస్అండ్‌డీ సెక్షన్‌లను సీఎండీ బలరాం తనిఖీ చేశారు. ఆయా సెక్షన్‌లలో పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.క్యాంటీన్‌ను పరిశీలించిన కార్మికులతో కలసి అల్పాహారం చేశారు. జీఎం సూర్యనారాయణ, పీఓ మధుసూదన్, పీఈ రాజాజీ, అధికారులు ఎర్రన్న, రాజేంద్రప్రసాద్, మేనేజర్ రమేష్ ఉన్నారు.

పని వేళలు మార్చాలని సీఎండీకి వినతి

ఎండల తీవ్రత దృష్ట్యా ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల పని వేళలను మార్చాలని ఆర్జీ-2 ఐఎన్‌టీయూసీ బృందం సీఎండీని కోరింది. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణరెడ్డి, నాయకులు ఎట్టెం కృష్ణ, అక్రం, ప్రభాకర్‌గౌడ్, రాములు, ఆకుల రాజయ్య, సమ్మయ్య, మోహన్‌రెడ్డి ఉన్నారు. ఓసీపీ-3లో సీఎండీ బలరాంను ఏఐటీయూసీ నాయకులు కలిసి వివిధ సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. సీఎండీని కలిసిన వారిలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవీ రావు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్, సెక్రెటరీ రాంచందర్, ఆర్జీ-2,3 సెక్రెటరీలు జిగుర రవీందర్, ఎంఆర్‌సీ రెడ్డిలతో పాటు ఆర్జీ-2 నాయకులు ఉన్నారు.

ఉద్యోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలి



గోదావరిఖని, ఏప్రిల్ 24: సింగరేణిని కాపాడడం కోసం ఉద్యోగులు నడుం బిగించాలని టీబీజీకేఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన టీబీజీకేఎస్ రాష్ట్ర సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 134సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి కోసం అనేక మంది అసువులు బాసారని చెప్పారు. సింగరేణి సంస్థ వినియోగించే యం త్ర సామాగ్రి, పనిముట్లను తయారు చేసే పరిశ్రమలను నెలకొల్పే విధంగా కోల్‌బెల్ట్ ఏరియా యువతను సింగరేణి యాజమాన్యం ప్రోత్సహించాలని, సింగరేణి సంస్థ కార్మికులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా కార్మికులకు సింగరేణి యాజమాన్యం కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికవాడల్లో కలుషిత నీటిని సరఫరా చేస్తున్నారని, ఇప్పటికైనా వారికి మంచినీటిని అందించాలని డిమాండ్ చేశారు. 14అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టగా, ఏకగ్రీవంగా ఆమోదించారు. సభ ప్రారంభం ముందు టీబీజీకేఎస్ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరులైన 13మంది యూనియన్ ప్రతినిధులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నూనె కొమురయ్య, మాదాసు రామమూర్తి, పర్లపల్లి రవి, శ్రీనివాసరావు, సంపత్, వడ్డేపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, పెట్టెం లక్ష్మణ్, సమ్మయ్య, వీరభద్రం, బడికెల సంపత్, జాహెద్‌పాషా, కాపు కృష్ణ, వెంకటేష్, సాంబయ్య, రవీందర్, చల్లా రవీందర్‌రెడ్డి, చెల్పూరి సతీష్, రమేష్, అవినాష్, శేషగిరి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మిర్యాల రాజిరెడ్డి

టీబీజీకేఎస్ అధ్యక్షుడిగా మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని, ఏప్రిల్ 24: తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడిగా మిర్యాల రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ప్రధాన కార్యదర్శిగా కొత్తగూడెం ప్రాంతానికి చెందిన కాపు కృష్ణను ఎన్నుకున్నారు. బుధవారం గోదావరిఖనిలో జరిగిన టీబీజీకేఎస్ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా పనిచేసిన రాజిరెడ్డిని అధ్యక్షునిగా ఎన్నికచేశారు. పూర్తిస్థాయి కమిటీ ఎన్నిక త్వరలో జరుగనున్నది.

మిర్యాల రాజిరెడ్డి కాపు కృష్ణ

హెచ్ఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కృష్ణ ప్రసాద్

గోదావరిఖని, ఏప్రిల్ 24: సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్(హెచ్ఎంఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సింగరేణి అధికారుల సంఘం మాజీ అధ్యక్షుడు గడిపెల్లి కృష్ణ ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం గోదావరిఖలోని కేంద్ర కార్యాలయంలో కేంద్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కృష్ణ ప్రసాద్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కృష్ణ ప్రసాద్ గతంలో సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షునిగా పని చేశారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు

ధర్మారం, ఏప్రిల్ 24: రైతులకు ఇబ్బందులు కలగకుండా వరిధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ సూచించారు. బుధవారం దొంగతుర్తి, ధర్మారం గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. వరిధాన్యంను కొనుగోలు కేంద్రంకు తీసుకువచ్చిన రైతులకు జాప్యం చేయకుండా కొనుగోలు చేయాలని ఆయన చెప్పారు. తహసీల్దార్ రజిత, మార్కెట్, వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.

పార్లమెంట్ అభ్యర్థికి గెలుపునకు కృషి చేయాలి

రామగిరి, ఏప్రిల్ 24: పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానికంగా ఏర్పాటుచేసిన బీజేపీ శక్తి కేంద్రాలు, బూత్ అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పొన్నం మౌనికను నియామక ఉత్తర్వులను అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మ్యోల్మామూరిశ్రీనివాస్, తీగల శ్రీధర్, నరేందర్, స్వామి, శ్రీకాంత్, విజయ్, మల్లన్న, కొప్పుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

ఓదెల, ఏప్రిల్ 24 : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీపీ రేణుకదేవి ప్రకటించారు. అధికంగా ఎండ వేడి, మరోపక్క శుభకార్యాలు ఉండడం వల్ల మండలంలోని ఎంపీటీసీలు సమావేశానికి హాజరు కాలేదు. సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, జీలకుంట ఎంపీటీసీ రాగిడి రవీందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు షాహేర్, కొందరు అధికారులు హాజరైనప్పటికీ కోరం లేనందున సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీపీ తెలిపారు.

పాఠశాల్లో వేడుకల హంగామా

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 24 : మండలంలోని నిమ్మనపల్లి పల్లవి మోడల్ స్కూల్ బుధవారం ఫేర్‌వెల్ డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు హాజరయ్యారు. పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య, పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి, ప్రిన్సిపాల్ లువాణి, శ్రీదేవి, డైరెక్టర్లు కార్తీక్, సరిత, మహేందర్, మల్లిక పాల్గొన్నారు.

కోల్‌సిటీటౌన్ : గోదావరిఖని గీతాంజలి హైస్కూల్‌లో బుధవారం ప్రీప్రై మరీ చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే, సాంస్కృతిక దినోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ హాజరై జ్యోతిప్రజ్వలన చేశా రు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. కరస్పాండెంట్ కంది రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్ ఇంజపురి పులేందర్, ట్రస్మా జిల్లా ప్రధానకార్యదర్శి చందుపట్ల తిరుపతిరెడ్డి, రామగుండం అధ్యక్షులు సమ్మారావు పాల్గొన్నారు. అలాగే చంద్రశేఖర్‌నగర్‌లోని గుడ్ మార్నింగ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే, స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికేట్స్, మెడల్స్‌ను అందజేసి అభినందించారు. కరస్పాండెంట్ అదర్ సండే సమ్మారావు, కార్పొరేటర్ పెంట రాజేష్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కంది రవీందర్‌రెడ్డి, రామగుండం ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చందుపట్ల తిరుపతిరెడ్డి, డైరెక్టర్ సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్ : మండల కేంద్రంలోని వేదవ్యాస హైస్కూల్‌లో బుధవారం ఉదయం నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులకు కాన్వకేషన్ సెర్మని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జూపాక ఉమామహే శ్వర్, డైరెక్టర్ గుర్రం దివాకర్, ప్రిన్సిపల్ కోట సదయ్య, తిప్పని సురేందర్, మిట్టపల్లి సబితా, మారుపాక సౌజన్య, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పిడియాట్రిక్ విభాగంలో అత్యున్నత సేవలు

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 24: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పిడియాట్రిక్ విభాగంలో అత్యున్నత వైద్య సేవలు అందిస్తున్నట్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీష చెప్పారు. బుధవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో పిడియాట్రిక్ విభాగంలో ఇన్సెంటివ్ కేర్, ఎసెన్సీ, ఐఎన్‌సీయూ విభాగాల్లో రోజుకు 120మంది పిల్లలకు వైద్య సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. గత ఆగస్టు నెల నుంచి ఇప్పటి వరకు నెలలు నిండని 8మంది చిన్నారుల బరువు పెంచి తల్లిదండ్రులకు అప్పగించామని, అందులో ఒక శిశువు 870గ్రాముల బరువుతో జన్మించగా ఆ శిశువుకు 45రోజుల్లో 2కిలోల బరువు పెంచడం జరిగిందన్నారు. సమావేశంలో ఆర్ఎంఓ అరుణ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రాజీవ్, శిరీష పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్?

జ్యోతినగర్, ఏప్రిల్ 24: ఎన్టీపీసీ శాలపల్లి రోడ్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో బుధవారం రాత్రి పేకాడుతున్న పలువురిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వారి నుంచి పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. పట్టుబడిన వారిలో ప్రముఖులు ఉన్నట్లు తెలిసింది.